




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం । 21 । జూన్। 2026 పేజీలు: 9


# మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**- రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ**

**- పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**

*ఈఎస్ఐ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో మంత్రి వివేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా రోగులతో మాట్లాడి వైద్యసేవలు, ఆసుపత్రిలో సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వర్గాలతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.*

2



*మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రోగులకు ఆధునాతన సదుపాయాలను అందించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. రోగుల రద్దీ అధికంగా ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రులలో వివిధ విభాగాల వైద్యులను, సదుపాయాలను పెంచవలసిన అవసరం ఉందని తెలిపారు.*

## నీట్ (యూజీ)-2026 పరీక్ష నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

2



*జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.*

# మైబూబ్ సాగర్ చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం పరిశీలించిన జగ్గారెడ్డి,నిర్మల



**హెచ్ఎండిఏ,ఫైనాన్స్,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తో సమీక్ష.**

**రూ.500 కోట్లతో చెరువు ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేలా ప్రణాళికలు.**

**త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన.**

2

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువును రూ. 500 కోట్లతో అభివృద్ధి చేసే దిశగా జగ్గారెడ్డి, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వేగం పెంచారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హంగులతో కింది బజార్ చెరువును అభివృద్ధి చేసేలా చేపట్టాల్సిన పనుల గురించి ఈ సందర్భంగా చర్చించారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి :**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి, జూన్ 20 మనం న్యూస్ ప్రతినిధి :-- జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.



**అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:**

ఎన్టిఏ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు

ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు

రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్కార్డ్ సైజ్ ఫోటో

పారదర్శక (ట్రాన్స్పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

**పాటించాల్సిన సూచనలు:**

‘ అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి

పరీక్షా కేంద్రంలో ఎన్టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

**నిషేధిత వస్తువులు:**

స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు

ఓఎంఆర్ షీ్ట్ అనవసర గుర్తులు చేయరాదు

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు.

పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారుఅభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

నీట్ (యూజీ)-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

---

## మైబూబ్ సాగర్ చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల

**హెచ్ఎండిఏ,ఫైనాన్స్,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తో సమీక్ష.**
**రూ.500 కోట్లతో చెరువు ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేలా ప్రణాళికలు.**
**త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన.**



సంగారెడ్డి జూన్ 20 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువును రూ. 500 కోట్లతో అభివృద్ధి చేసే దిశగా జగ్గారెడ్డి, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వేగం పెంచారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని హంగులతో కింది బజార్ చెరువును అభివృద్ధి చేసేలా చేపట్టాల్సిన పనుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. కిలోమీటరున్నర పొడవున ఉన్న చెరువు కట్టను అభివృద్ధి చేయడంతో పాటు, నెక్లెస్ రోడ్, పార్కులు ఏర్పాటు చేసే అంశాలపై చర్చించారు. సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలతోపాటు, హైదరాబాద్ నుంచి వచ్చే వారికి ఆహ్లాదం పంచేలా కింది బజార్ చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన!**

త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కింది బజార్ చెరువు కట్ట పనులకు శంకుస్థాపన చేసేలా పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన అన్ని ప్రతిపాదనలు పూర్తి చేయాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఈ ప్రాంతాన్ని అందుబాటులోకి తేవాలన్నారు.





**చెరువు వద్దకు వెళ్లి.. పరిశీలన!**

సమీక్ష నిర్వహించిన అనంతరం జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతో కలిసి కింది బజార్ చెరువు కట్ట వద్దకు వెళ్లారు. అలుగు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏమేం పనులు చేయాలనే అంశమై ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.

---

## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**
**- రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ**
**- పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**



పటాన్ చెరు, జూన్ 20(మనం న్యూస్) : ఈఎస్ఐ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో మంత్రి వివేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా రోగులతో మాట్లాడి వైద్యసేవలు, ఆసుపత్రిలో సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వర్గాలతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రోగులకు ఆధునాతన సదుపాయాలను అందించేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నామన్నారు. రోగుల రద్దీ అధికంగా ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రులలో వివిధ విభాగాల వైద్యులను, సదుపాయాలను పెంచవలసిన అవసరం ఉందని తెలిపారు. రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సదుపాయాలను, మందులను అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, ఉద్యోగ విభాగం సెక్రటరీ హరిచందన, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ పార్టీలకు ప్రజలు చరమగీతం పాడతారు: డాక్టర్ కె. లక్ష్మణ్










గజ్వేల్ జూన్ 20 మనం న్యూస్ : రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ శనివారం గజ్వేల్ పట్టణంలో కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి నివాసాన్ని సందర్శించి , వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రజాస్వామ్య ప్రక్రియలో వరుసగా మూడు సార్లు ప్రజల మద్దతుతో ప్రధాని అయిన నాయకుడు మోదీయేనని పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసిన నాయకుడు మోదీ అని పేర్కొన్న ఆయన, ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా, దళిత నాయకుడిని రాష్ట్రపతిగా, దక్షిణాది ప్రాంతానికి చెందిన ఓబీసీ నాయకుడిని ఉప రాష్ట్రపతిగా చేసిన ఘనత బీజేపీదేనన్నారు. మహిళలకు అత్యున్నత పదవులు కల్పించి సాధికారతకు పెద్దపీట వేసిందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీగా మారిందని, నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులే ప్రధానమంత్రి పదవిని అనుభవించారని విమర్శించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా కుటుంబ పాలనకు ప్రజలు విసిగిపోయారని, బీఆర్ఎస్ హయాంలో లంచాలు లేకుండా పనులు జరగలేదని ఆరోపించారు.

అవినీతి రహిత పాలన అందిస్తున్నది బీజేపీ మాత్రమేనని, 'సబ్ కా సాత్ - సబ్ కా వికాస్' సిద్ధాంతంతో మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, రామ మందిర నిర్మాణం వంటి అంశాల్లో కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఏకకాల ఎన్నికల ప్రతిపాదనను కూడా కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని విమర్శించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకంగా వ్యవహరించిందని, భవిష్యత్తులో యూనిఫాం సివిల్ కోడ్ను కూడా తీసుకువస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరిగే అవకాశముందని పేర్కొన్నారు.

అనంతరం ఇంటి ఆవరణలో మొక్క నాటి, చెట్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు, గజ్వేల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వల్లప్ప శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ పెంటి రాజు, మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శీను, ఉపాధ్యక్షులు బాలు భూపతి, రాష్ట్ర నాయకులు సిద్దల రవి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్, బైరి ప్రభాకర్, వైశ్య సంఘం నాయకులు సత్యనారాయణ, కురుమ సంఘం నాయకులు బొమ్మ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పుల్కల్ కోఆపరేటివ్ సొసైటీలో డీఏపీ బస్తాల వివాదం

### సెక్రటరీకి షోకాజ్ నోటీసులు జారీ

పుల్కల్ జూన్ 20 (మనం న్యూస్) పుల్కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో డీఏపీ ఎరువుల పంపిణీపై వివాదం చెలరేగింది. సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి సామాన్య రైతులకు పంపిణీ చేయాల్సిన 50 బస్తాల డీఏపీని స్వయంగా తీసుకెళ్లారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ యువకులు వీడియోలు తీసి మీడియాతో పాటు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు ఏడి రమాదేవి, ఏవో చైతన్య సంఘానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సొసైటీ సెక్రటరీ నాగయ్యకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఈ సందర్భంగా ఏడి రమాదేవి మాట్లాడుతూ, డీఏపీ పంపిణీలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సొసైటీ లైసెన్సు కూడా సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, చైర్మన్ అనంతరావు కులకర్ణి మీడియా సమావేశంలో గతంలో ఇచ్చిన వివిధ రుణాల వివరాలను ప్రస్తావించడం మరో వివాదానికి దారితీసింది. బ్యాంకు ఖాతాదారుల వ్యక్తిగత రుణ వివరాలను బహిరంగంగా వెల్లడించడం చట్ట విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని సంబంధిత వ్యక్తులు తెలిపారు.సామాన్య రైతులకు అందాల్సిన డీఏపీ బస్తాలు అందకుండా పోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పది ప్రతిభావంతులకు గిఫ్టుగా సైకిళ్ళు అందించిన ఎమ్మెల్యే గూడెం

**- రూ.35 లక్షల ఎమ్మెల్యే 'జీఎంఆర్' సొంత నిధులతో 438 విద్యార్థులకు పంపిణీ**



పటాన్ చెరు, జూన్ 20(మనం న్యూస్) : పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని ఆరంభించారు. పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి 2025 - 2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన 438 విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ చేపట్టారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేటు పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి వినూత్నంగా సైకిల్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళు కొనుగోలు చేసి అందించడం జరిగిందని తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విద్యార్థులకు ఆత్మబంధువుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల విద్యాశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# నిద్రమత్తులో హమాలి కార్మికుడు మృతి



మనం న్యూస్ కొండాపూర్20 .6.2026. ప్రాంతాలలోను పిర్యాది: శ్రీ దాదులాల్ సాకేత తండ్రి మహవీర్ సాకేత, వయస్సు: 29 సం. రాలు, కులం: ఖిఇ-హరిజన్, వృత్తి: డ్రైవరు, ఖ/౯ సిద్ధి, మధ్య ప్రదేశ్ రాష్ట్రం. ప్రస్తుతం: లక్ష్రామ్ గ్రామం, పటాన్చేరు మండలం. మృతుడు: ఫిర్యాది కి వరుసకు అల్లుడు అయిన ప్రకాష్ సాకేత తండ్రి శ్యామ్ లాల్ సాకేత, వయస్సు: 27 సం. రాలు, కులం: ఖిఇ-హరిజన్, వృత్తి: డ్రైవరు, ఖ/౯ సిద్ధి, మధ్య ప్రదేశ్ రాష్ట్రం. ప్రస్తుతం: లక్ష్రామ్ గ్రామం, పటాన్చేరు. తేదీ: 20.06.2026 నాడు మహతాబ్పూర్ గూడ నుండి సంగారెడ్డి వైపు తన భీజీఇఖ్ఖట ర్ఫిజీజీఫిజ్భా ఛ్చటజీఖూ౯. ఖీఎ 07ు2467 ను డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండగా మార్గ మధ్యలో తెల్లవారు జామున అందాజ 03.30 గంటల సమయంలో మల్కాపూర్ గ్రామం, కొండాపూర్ మండలం శివారులోని గోదాం వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ఔటటడఛ్ఛటజీఖూ౯. అ౯ 16ఖీఇ 9918 ను వెనుక వైపు నుండి టక్కరు ఇవ్వగా బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించినాడు అని పిర్యాదు రాగా కేసు నమోదు చేసినట్లు ఖిఇ సోమేశ్వరీ తెలిపినారు.




## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఐ డి ఏ బొల్లారం,జూన్,20;(మనం న్యూస్): బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల యోగాసనాలను ప్రదర్శించారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా, శరీరం మరియు మనస్సు మధ్య సమతుల్యతను సాధించేందుకు అత్యంత ప్రభావవంతమైన సాధనమని తెలిపారు. యోగా వల్ల మనస్సు స్థిరపడటంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థుల విద్యా ప్రగతికి కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు సింహాచలం, మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.




# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఎందుకు?

### రోడ్డుపైనే బస్సులు నిలపడంతో తీవ్ర ఇబ్బందులు
### ఉన్న ఒక్క బస్టాండ్ ను కూడా పట్టించుకోని బస్ డిపో మేనేజర్



గజ్వేల్ జూన్ 20 మనం న్యూస్. ప్రయాణికులందరికీ ఎంతో సులువుగా ఉండాలని ఉద్దేశంతో గజ్వేల్ పట్టణం నూతన బస్టాండ్ ను ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. కోట్లు వెచ్చించి బస్టాండ్ ఏర్పేడు చేయడం ప్రభుత్వం వంతైతే ప్రభుత్వ అధికారులే దాన్ని పట్టించుకోకపోవడం ఎంతో బాధాకరం. ప్రజలందరికీ అనువుగా ఉండి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా కొంతమంది అధికారులు చూసి చూడనట్లు వివరించడంతో ప్రజలకు ఈ అగచాట్లు తప్పక ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం జరుగుతుంది. గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రజలందరికీ అనువుగా ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు దీనిని పట్టించుకోకుండా రోడ్డుపైనే ఆర్టీసీ బస్సులను నిలపడంతో తీవ్ర ఇబ్బందికరంగా మారింది. బస్టాండ్ లోపలికి బస్సులు పోకుండా రోడ్డుకు ఇరువైపులా బస్సులను పార్కు చేయడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గతంలో చాలాసార్లు ఈ బస్టాండ్ సమీపంలోనే ప్రమాదాలకు గురై అంగవైకల్యం బారిన పడ్డ చాలా మంది ఉన్నారు కానీ వారి ని అధికారులు దృష్టిలో ఉంచుకో నాయనా బస్సులను బస్టాండ్లో నిలుపుదల చేస్తే బాగుంటనే ఉద్దేశం ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ప్రజలు బలి పశువులుగా మారే అవకాశం గా మారింది. బస్టాండ్లో కూర్చోవడానికి అనువుగా ఉన్నప్పటికీ బస్సులు అక్కడికి రాకపోవడంతో రోడ్డుపైనే పార్కు చేయగా వాటి కోసం ఎదురుచూస్తూ ముసలివారు చిన్నపిల్లలు ఎంతో ఇబ్బందికి గురవుతున్నారు. ఇది కాకుండా ఇటీవలే పాఠశాలలో కళాశాలలు ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన చాలామంది చిన్నారులు బస్టాండ్ సమీపము రావడంతో బస్టాండ్ ప్రాంతం అంతా కిక్కిరిసిపోతుంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో ఎక్కడి నుంచి ముందుకు వస్తుందో అని ఉద్దేశంతోనే బిక్కుబిక్కుమంటూ రోడ్డుపైన బస్సుల గురించి ఎదురు చూస్తూ ప్రమాదాల పాలవుతున్నారు.



### ఉన్న ఒక్క బస్టాండ్ కూడా పట్టించుకో ని డిపో మేనేజర్

నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాలను పాటు వివిధ కు చెందిన వందల మంది ప్రయాణికులు విద్యార్థులు గజ్వేల్ పట్టణానికి రావడం జరుగుతుంది. కానీ వాహనాలు రోడ్డుపైనే పార్కు చేయడంతో ఎంతో ఇబ్బంది గురవుతున్నారు. దీనితో ప్రజలు అసహనానికి గురై ఉన్న ఒక్క గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్ సైతం గజ్వేల్ డిపో మేనేజర్ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో గజ్వేల్ పట్టణానికి చాలా దూరంలో ఒక బస్టాండ్ నిర్మించగా అక్కడకు సరైన సదుపాయాలు లేకపోవడంతో పట్టణంలో ఈ బస్టాండ్ నిర్వహించడం జరిగింది కానీ ఈ బస్టాండ్ కూడా ఈ డిపో మేనేజర్ పట్టించుకోకుండా గాలికి వదిలేయడం ఎంతవరకు సమంజసం అని చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ వెంటనే స్పందించి అక్కడ ఒక అధికారి నియమించి బస్సులన్నీ రోడ్డుకి వెళ్లేలా చూడాలని రోడ్డుపైన బస్సులను మార్పు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. అలాగే సాయంత్రం కాగానే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చాలా మంది బస్టాండ్ సభ్యులు రావడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని కూడా ట్రాఫిక్ అధికారులు ఒక పోలీస్ ట్రాఫిక్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహించేలా చూడాలని ప్రజలు కోరారు.



## పల్లెర్ల చంద్రయ్యను పరామర్శించిన నర్సారెడ్డి

గజ్వేల్ జూన్ 20 మనం న్యూస్ : నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పల్లేర్ల రవీందర్ తండ్రి చంద్రయ్య ఇటీవలే తూప్రాన్ లోని సాయిబాబా ఆలయం వద్ద మెట్ల పైనుండి జారి పడడం జరిగింది. దానితో మోకాలికి గాయం కాగా గజ్వేల్ పట్టణంలోని లైఫ్ క్యూర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి లైఫ్ క్యూర్ హాస్పిటల్ లో మోకాలి చికిత్స పొందుతున్న చంద్రయ్యను పరామర్శించి ధైర్యాన్ని చెప్పడం జరిగింది. ఈయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పల్లేరు రవీందర్, తూప్రాన్ కౌన్సిలర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పైప్లైన్ లీకేజీ మరమ్మత్తుల కారణంగా జూన్ 21, 22 తేదీలలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**ఈ.ఈ. విజయలక్ష్మి**

సంగారెడ్డి, జూన్ 20 మనం న్యూస్ ప్రతినిధి : ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మిషన్ భగీరథ పరిధిలోని బూసారెడ్డిపల్లి ఫిల్టర్ బెడ్ నుండి బుదేరా వరకు ఉన్న 1200 మి.మీ. ప్రధాన పైప్లైన్లో లీకేజీ ఏర్పడిన కారణంగా అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నారని, మరమ్మత్తు పనుల నేపథ్యంలో జూన్ 21 (ఆదివారం) మరియు జూన్ 22 (సోమవారం) తేదీలలో క్రింది మున్సిపాలిటీలు మరియు మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని మిషన్ భగీరథ ఈ.ఈ. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు: మునిపల్లి,కోహీర్, ఝరాసంగం,జహీరాబాద్, మొగుడంపల్లి,సంగారెడ్డి, కంది, సదాశివపేట కొండాపూర్,తెల్లాపూర్ అమీన్పూర్,ఇంద్రేశం పటాన్చెరు మున్సిపాలిటీలు మరియు మండలాలకు నీటి సరఫరా నిలివి పోతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆమె కోరారు.



## హలో మాల ఛలో మెదక్

నర్సాపూర్ 20మనం న్యూస్: సంగారెడ్డి పట్టణ కేంద్రంలో సంగారెడ్డి కొండాపూర్ జగన్ గారికి హలో మాల చలో మెదక్ లో నిర్వహిస్తున్నటువంటి హలో మాల చలో మెదక్ కరపత్రాన్ని మాల కుల సంఘ నాయకులకు అందజేసిన తప్పకుండా హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బొమ్మల మైసయ్య ఆకుల పెంటయ్య . వీరుడు కృష్ణ. నీరుడి దుర్గేష్. ఎడ్ల వెంకట్ . తదితర కుల సంఘం నాయకులు పాల్గొన్నారు...

# జహీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్యతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించండి

**కాంపౌండ్ వాల్ నిర్మించాలి, బడి పిల్లలకు రక్షణ కల్పించండి**

**సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్**

**సిపిఎం ఆధ్వర్యంలో పాఠశాల సందర్శన**



జహీరాబాద్ జూన్ 20 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ ప్రభుత్వ పాఠశాల లో అనేక రకాల సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ యాదవ్ డిమాండు చేశారు. గ్రామాలతోపాటు చిన్న పట్టణ కేంద్రాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల దుస్థితి అధ్వాన్నంగా తయారైనా సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. జహీరాబాద్ ఏరియాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను సిపిఎం బృందం సభ్యులు అధ్యయనం చేసి, ఒక నివేదికను రూపొందించి, శనివారంనాడు సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ యాదవ్ పత్రికల వారికి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను అధ్యయనం చేసి, అధికారులు కావలసిన వనరులను కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ పాఠశాలలో ఏ సమస్య ఉందో ఆ పాఠశాల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని డిమాండు చేశారు. ఆయా వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హైస్కూల్లోని విద్యార్థులు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా కనీసం తాగడానికి నీరు కూడా లేవని, నీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు పాడైందనీ, కాంపౌండ్ వాల్ లేకుండా పాఠశాల పూర్తిగా ఇబ్బందుల్లో ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు అనేక రకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ యాదవ్ మరో డిమాండు చేశారు. పట్టణ ఆకతాయిలు తరగతి గదుల తాళాలు పగలగొట్టి ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు లైట్లు ధ్వంసం చేయడమే కాకుండా మద్యం తాగి అక్కడే బాటిళ్లు పాఠశాల ఆవరణలో పడేస్తు న్నారని దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారని, వెంటనే పాడైన బోరును సరిచేయాలని, లేదంటే కొత్త బోరు వేసి నీటి సదుపాయం కల్పించాలని, కొత్తగా నిర్మించిన 8 తరగతి గదులను ప్రారంభించాలని, నీరు లేక కనీసం టాయిలెట్స్ కూడా ఉపయోగించ కుండా విద్యార్థులు ఇబ్బందులు పడటం బాధాకరమని అన్నారు. విద్యార్థులు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టా డుతున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లుకాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేష్, ముజాహిద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకరణ్లో ఘనంగా నిర్వహించిన ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన కార్యక్రమం



సంగారెడ్డి, జూన్ 20 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామంలోని అపిటోరియా రీసెర్చ్ సెంటర్లో ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈపీఎఫ్ఓ ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-1 శ్రీజిత్ పి.ఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 15 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 200 కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, ఇంద్రకరణ్ కేంద్రంలో పాల్గొన్న వారు ప్రత్యక్షంగా వీక్షించారు. ఇంద్రకరణ్లో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 280 మంది పాల్గొన్నారు. వీరిలో 50 మంది లబ్ధిదారులు, 30 మంది యజమానులు, 190 మంది ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు ఈపీఎఫ్ఓ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా 50 మంది కొత్త ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన కింద మొదటిసారిగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతానికి సమానంగా గరిష్టంగా రూ.15 వేల వరకు ఆర్థిక ప్రోత్సాహకం అందించబడుతుంది. అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పించే యజమానులకు రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందించబడతాయి. అలాగే తయారీ రంగ సంస్థలకు మరో రెండేళ్లపాటు అదనపు ప్రయోజనాలు కల్పించబడుతున్నాయి.



ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన కేవలం ఉద్యోగాల కల్పన పథకం మాత్రమే కాదు. ఇది యువత ఆశయాలను బలోపేతం చేస్తూ, పరిశ్రమలు మరియు ఉద్యోగుల మధ్య బలమైన వారధిగా నిలిచే కార్యక్రమం అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు ఈ పథకం యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.



# హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం

హుస్నాబాద్ రిపోర్టర్ జూన్ 20 మనం న్యూస్: రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ రైతుల గొంతుకోస్తుందని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడారు. రైతుబంధు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. కనీసం రైతు బీమా ఎల్ఐసి ప్రీమియం డబ్బులు కూడా చెల్లించపోవడంతో ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా కూడా అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి అందులో కూడా కోతలు విధిస్తున్నరన్నారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పి కొనుగోలు చేయడం చేతకాక కేంద్ర ప్రభుత్వంపై నేపం వేస్తోందన్నారు. కేవలం హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 68,000 మంది పైగా రైతులకు రైతుబంధు ఇంతవరకు పడలేదన్నారు. యూరియా కోసం కూడా రైతులు చెప్పులు క్యూ లైన్ లో పెట్టి అరిగోసా పడాల్సిన పరిస్థితి నెలకొందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

# హుస్నాబాద్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్

**రాజీమార్గమే రాజ మార్గము హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ బి రేవతి**






హుస్నాబాద్, రిపోర్టర్ :జూన్ 20 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ని కోర్టులో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి బి రేవతి మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమని ప్రజలు తమ విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసుకోకుండా కోర్టుల చుట్టూ తిరగకుండా ఇరు వర్గాల వారు మాట్లాడుకుని రాజీ కుదుర్చుకొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ జడ్జి ప్రమిద సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి ఏసీపీ సదానందం, సిఐ కొండ్ర శ్రీనివాస్,న్యాయవాదులు రామకృష్ణ,బాకం సంపత్, దీకొండ ప్రవీణ్,కక్షిదారులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన ఆటలతోనే గుర్తింపు

**ములుగు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంత రెడ్డి**




ములుగు జూన్ 20 మనం న్యూస్: క్రమశిక్షణతో కూడిన ఆటలతోనే క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ ఎన్ వీ హనుమంత రెడ్డి అన్నారు. శనివారం రోటరీ క్లబ్ గజ్వేల్ ఆధ్వర్యంలో ములుగులో నిర్వహించిన మొలుగు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యత సాధించాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడల్లో రాణించాలని, పార్టిసిపేషన్ తోనే నైపుణ్య పెరుగుదల జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సాయి రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, చైర్మన్లు కొడాలి చంటి, కర్ణాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు కడపల నరసింహారెడ్డి, రైసింగ్ గరుడ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ హరీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# గుమ్మడిదల నూతన ఎస్ఐగా అరుణ్ కుమార్ గౌడ్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 20 : గుమ్మడిదల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా అరుణ్ కుమార్ గౌడ్ శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్ నుండి గుమ్మడిదలకు అరుణ్ కుమార్ గౌడ్ వచ్చినట్లు ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి వికారాబాద్ కు బదిలీపై వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా లీకేజీ యువసేన

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 20 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకి చెందిన బుల్లబోయిన శ్రీకాంత్ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ బాధ్యత కుటుంబాన్ని శనివారం నాడు పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి కె జి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలి

**నల్లవల్లి సర్పంచ్ : కొరివి రాణి సురేష్**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 20 : అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని నల్లవెల్లి సర్పంచ్ కొరివి రాణి సురేష్ అన్నారు. శనివారం నాడు గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన మహిళా సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఉమాదేవి హాజరయ్యారు. మహిళా సాధికారత, మహిళల హక్కులు, ఆరోగ్యం, పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఈవో బాలకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, వార్డు సభ్యులు రజని, జితేందర్, కమ్మరి రాము, మంజుల అశోక్ గౌడ్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు




**5420 క్రిమినల్ కేసులు**
**7 సివిల్ కేసులు**
**మోటారు ప్రమాద కేసులలో రూపాయలు 78, 67, 500/-పరిష్కరించారు**
**బ్యాంకు పి ఎల్ సి కేసులలో రూపాయలు 3, 47, 160/- పరిష్కరించారు**

సిద్దిపేట రిపోర్టర్, జూన్20 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ ఛైర్పర్సన్ కే. సాయి రమాదేవి, ఎన్. సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, సిద్దిపేట ఎఫ్ ఎ సి సెక్రటరీ,





డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సిద్దిపేట వారితో కలిసి ప్రారంభించారు. ఈ రోజు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 5420 క్రిమినల్ కేసులు,27 సివిల్ కేసులు, మోటారు ప్రమాద కేసులలో రూపాయలు 78, 67, 500/-పరిష్కరించారు.

బ్యాంకు పి ఎల్ సి కేసులలో రూపాయలు 3, 47, 160/- పరిష్కరించారు.

ఏ.సత్యనరణ అనే వ్యక్తీ కి 01 -01 2025




రోజున కరీంనగర్ పట్టణం లోని కేబుల్ బ్రిడ్జి దగ్గర ఆక్సిడెంట్ జరిగింది. ఈ కారణంగా అతను 7 లక్షల కోసం ఎంవీఓపీ 65/2025 కేసు ను ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ లో వేయడం జరిగింది. ఈ రోజు గో - డిజిట్ ఇన్సురన్సు కంపెనీ అడ్వకేట్, టీ. ప్రవీణ్ రెడ్డి కేసు ను ఆరు లక్షల డెబ్బై వేలకి రాజీ కుదిర్చారు.

ఈ కార్యక్రమంలో వై.జయ ప్రసాద్, ఐ-అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, సిద్దిపేట, ఏ. కుమార స్వామి,అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, సిద్ధిపేట.

బి.సాధన, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సిద్దిపేట, కుమారి. వి. తరణి,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిద్దిపేట, కే. సౌజన్య, 11 -అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, సిద్దిపేట,

ఏ. కాంత రావు, -క్లాసు మేజిస్ట్రేట్, సిద్దిపేట, రమేష్ బాబు, ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్, సిద్ధిపేట సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మరియు న్యాయసేవా సంస్థ సిబ్బంది,బ్యాంకు మేనేజర్స్ , బ్యాంకు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# 'పెన్నార్'లో మూడో సారి మోగిన 'గంట'

**- పరిశ్రమ కార్మిక సంఘం ఎన్నికల్లో బీఆర్టీయు గెలుపు**
**- ప్రతి కార్మికుడికి బంగారు భవిష్యత్తు అందిస్తాం**
**- బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, నేతలు యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి**

పటాన్ చెరు, జూన్ 20 (మనం న్యూస్) :



పటాన్ చెరు పరిధిలోని పెన్నార్ పరిశ్రమలో మరోసారి గంట మోగింది..శనివారం పరిశ్రమలో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గంట గుర్తుపై పోటీ చేసిన బిఆర్టియు సంఘం హ్యాట్రిక్ విజయం సాధించింది. శనివారం ఉదయం పరిశ్రమలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 465 ఓట్లకు గాను..460 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బిఆర్టియుకి 253 ఓట్లు..కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన సిఐటియుకి 207 ఓట్లు పోలయ్యాయి. 46 ఓట్ల మెజార్టీతో బిఆర్టియు ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా పరిశ్రమ గేటు వద్ద నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. వరుస గా మూడు పర్యాయాలు బిఆర్టియు కి ఘన విజయాన్ని అందించడం పట్ల ప్రతి కార్మికుడికి రుణపడి ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పరిశ్రమలోని ప్రతి కార్మికుడి సంక్షేమానికి అనునిత్యం కృషి చేయడం మూలంగానే హ్యాట్రిక్ విజయం సాధ్యమైందన్నారు. ఘన విజయాన్ని అందించిన ప్రతి కార్మికుడికి రుణపడి ఉంటామని.. వారి నమ్మకానికి అనుగుణంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్ రావు, రామ్మోహన్ రావు, పెంటయ్య, జానకిరామ్, వెంకటేశ్వర్లు, బివి రావు, సోమేష్, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక భరోసా

**ప్రతి ఆడబిడ్డ వివాహానికి కానుకగా రూ.21.వేల సహాయం సిద్ధాపూర్ సర్పంచ్ మహమ్మద్ షరీఫ్**

ఝరాసంగం. జూన్ 20.మనం. న్యూస్:ఝరాసంగం మండలంసిదపూర్ గ్రామంలోని పేద కుటుంబాలకు చేయూతగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని గ్రామ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ తెలిపారు. శనివారం తెలుగు నాగన్న. దంపతుల కుమార్తె. కీర్తనా వివాహ ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, నూతన వధువును ఆశీర్వదించి, ఆమె పెళ్లి ఖర్చులకు తోడ్పాటుగ్గా 21000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసాగా నిలుస్తూ, ఇకపై ప్రతి ఆడబిడ్డ వివాహానికి గ్రామం తరపున 20.వేల రూపాయల సహాయాన్ని అందిస్తామని మొహమ్మద్ షరీఫ్ ఈ సందర్భంగా తెలిపారు. వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె వివాహానికి దొరికిన సహాయానికి సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ.కే సంగారెడ్డి.బాబూసాబ్. చంద్ పాషా. హుసేన్ ముల్సాబ్. మహేష్. మొహమ్మద్ విష్ణు రెడ్డి. మొయిజ్.. తాజుద్దీన్. అయూబ్. రాములు.పాటు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవం

**పేద ప్రజల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్లు**

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటు మియా**

మనం న్యూస్ వట్పల్లి జూన్ 20:- రేగోడ్ మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన గడిగెల నవనీత యాదయ్య ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవం శనివారం నాడు రేగోడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా, మండల ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, పేద ప్రజల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమని వారు తెలిపారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లికార్జున్, కె. హేమలత, మున్నూరు బుజ్జమ్మ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, వార్డు మెంబర్లు గొల్ల భాస్కర్, సంఘీ యాదయ్య, నాయకులు కె. ప్రభాకర్, డి. శివకుమార్, దుర్గయ్య, భార్గరెడ్డి, బస్వరాజ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.







## కట్కూరు గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం

**జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి యంత్ర శిల విగ్ర ప్రతిష్ట మహోత్సవం**

అక్కన్నపేట రిపోర్టర్ జూన్ 20 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట శనివారం రోజున సుముహూర్తం నా మంగళ వాయిద్యాల మధ్య వేద పారాయణము విగ్రస్థాపన ప్రాణ ప్రతిష్ట వేద మంత్రాలతో విగ్రహ ప్రతిష్ట దాతల సహకారంతో ఆలయనిర్మాణం చేయడం జరిగింది

విగ్రహ దాతలు బై రోజు అరుణ సత్యనారాయణ, బై రోజు ప్రసన్న రామన్న, ఉత్సవ విగ్రహ దాత ఉల్లి శైలజ శ్రీనివాస్ చార్యులు, మండప గ్రానైట్ దాత ఎర్లగుంట కేశవరెడ్డి , టైల్స్ దాత ఎగ్గోజు వెంకటేశ్వర్లు చారి ఆలయ కమిటీ సభ్యులు భైరవ సత్యనారాయణ,బైరాజ్ వీరయ్య చారి,చిలు పూరి బ్రహ్మచారి, బైరోజు బ్రహ్మచారి చిలుకూరి రాజమౌళి చారి కందుకూరి బ్రహ్మచారి బైరోజు లక్ష్మీనారాయణ వడ్లూరి సత్యనారాయణ బైరోజు శ్రీమతి, చిలు పూరి సువర్ణ, చిలు పూరి శారద, గ్రామ శాఖ ముఖ్య అతిథులు కొడముంజ బాలరాజు గ్రామ సర్పంచ్, కొల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్, పంజా రాజయ్య కోపరేటివ్ అధ్యక్షులు, భూపతి ముకుంద రెడ్డి కోఆపరేటివ్ వైస్ చైర్మన్, జిల్లెల్ల ప్రతాపరెడ్డి, కొలుగూరి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్, జిల్లెల్ల అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్, బడుగు రామచందర్ టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లెల్ల గాల్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులు, ఐరుగు దిండ్ల రాజకుమార్ బిజెపి నాయకులు, ఉల్లెంగుల రాజు కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారువేదమంత్రాలతో స్వామి వారి కృప గ్రామం పై ఉండాలని విగ్రహ ప్రతిష్ట అనంతరం కళ్యాణ నిర్వహించడం జరిగింది . తదనంతరము భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది గ్రామస్తులు అందరు పెద్ద ఎత్తున కళ్యాణంలో పాల్గొనడం జరిగింది





## మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జిగా పంగ బాబు

నంగునూరు, జూన్ 20 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన పంగ బాబు బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా నియమితులయ్యారు. బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు(కో-ఆర్డినేటర్లు) అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులతో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర నేతలకు పలు సూచనలు చేశారు. బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య ఆదేశాల మేరకు పంగ బాబును మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జిగా నియమించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. జోన్(నల్గొండ)-3 బీఎస్పీ చీఫ్ జోన్ ఇంఛార్జి పర్యవేక్షణలో పంగ బాబు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జిగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి శనివారం పంగ బాబు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ అధ్యక్షుడు కొండ పలకల సంపత్, కోశాధికారి శ్రీరాముల యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ ఇంఛార్జిగా నిమితులైన పంగ బాబు మాట్లాడుతూ బహుజన ఉద్యమాన్ని వ్యాప్తి చేయడం ద్వారా బీఎస్పీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ తనను నియమించిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి, బీఎస్పీ చీఫ్ సెక్టార్ సమన్వయకర్తలు(కో-ఆర్డినేటర్లు) అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం స్టీల్ ప్లేట్లు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

గజ్వేల్ జూన్ 20 మనం న్యూస్: గజ్వేల్ మండలం బెజగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా 59 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా పేద విద్యార్థిని, విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి ప్రత్యామ్నాయంగా స్టీల్ వాటర్ బాటిల్స్ స్టీల్ ప్లేట్లు, అందజేసినట్లు తెలిపారు. పద్మశాలి సంఘం సొంత నిధులతో 13 ,500 రూపాయల విలువ గల స్టీల్ వాటర్ బాటిల్స్, స్టీల్



ప్లేట్లు, పంపిణీ ప్రతిష్టాత్మకంగా సమాజ శ్రేయస్సు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పద్మశాలి సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయురాలు బాలమణి ,ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్ నకిర్త గోపాల్, ఉప సర్పంచ్ దుబ్బాక కరుణాకర్, హైస్కూల్ హెచ్.ఎం .పీ. రమేష్ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు శంకరయ్య జి. జ్యోతి జి. కనకరాజు, సభను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం స్టీల్ వాటర్ బాటిల్స్, ప్లేట్లు అందజేయడం అభినందనీయమని కొనియాడినారు.. దీనికి సహకరించిన దాతలు బొల్లిబత్తుల దేవదాసు, తలకొక్కుల మధుసూదన్, నాగరాజు నేత, యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పాషికంటి శ్రీనివాస్, షేర్ల నర్సింలు. మహేందర్,పెండెం కృష్ణ. గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలమణి గారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, చెప్యాల మల్లేశం, నల్ల శివకుమార్, పద్మశాలి సంఘం కులస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

## నేడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని పలు ఏరియాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్ జూన్ 20 మనం న్యూస్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని పలు ఏరియల లో ఆదివారం రోజున 11కేవీ విద్యుత్ లైన్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 10 గంటల వరకు వైష్ణవి గార్డెన్ రోడ్, ముత్రాజపల్లి రోడ్, ఆఫీసర్స్ కాలనీ, ముత్రాజపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ మరియు భరత్ నగర్ ఏరియా లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అలాగే మధ్యాహ్నం 4 గంటల నుండి 6 గంటల వరకు తూప్రాన్ రోడ్ పై జంక్షన్ నుండి తూప్రాన్ రోడ్ మరియు చేగుంట రోడ్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ గజ్వేల్ ఏఈ మారుతి తెలిపారు.

నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# ధనాసిరి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో
# తరగతి గదులు లేక విద్యార్థుల అవస్థలు

**ధనాసిరి ప్రభుత్వ పాఠశాల కాంగ్రెస్ ప్రభుత్వ విద్యాశాఖ నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం**

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం**






జహీరాబాద్ జూన్ 20 మనం న్యూస్: మొగుడంపల్లి మండలం ధనశ్రీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సరైన తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు గురవుతున్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం ఆరోపించారు. 2026- 2027 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికిని ప్రభుత్వ బడుల్లో సరైన తరగతులు లేక విద్యార్థులు సతమతమ వుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి, పరిశీలించడం జరిగింది. ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,వంట సిబ్బంది విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం కూడా జరిగింది.ధనాసిరి ఉన్నత పాఠశాల భవనాన్ని మూడు సంవత్సరాల క్రితం తొలగించి 'మన ఊరు - మన బడి' పథకం కింద రూ.1.45 కోట్లతో కొత్త భవనాన్ని మంజూరు చేశారని ఆయన తెలిపారు. కాంట్రాక్టరు సుమారు రూ.90 లక్షల విలువైన పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణం నిలిచిపోయిందని ఆయన చెప్పారు. దీంతో సుమారు 180 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల గదుల్లోనే ఉన్నత పాఠశాల నిర్వహించ బడుతోందని ఆయన వివరించారు. ఉదయం ప్రాథమిక పాఠశాల, మధ్యాహ్నం ఉన్నత పాఠశాల తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు తరగతి గదుల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదనడానికి ఈ దనాసిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలనే నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వం కార్పోరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఒక పూట బడులతో విద్యార్థులు సక్రమంగా విద్యపై దృష్టి పెట్టి చడవలేక పోతున్నారని, టీచర్లు సమయ పాలన సరిపోక అనుకున్న మేరకు విద్యార్థులకు విద్యాబోధన చేయలేక బాధపడ్డున్నారని ఆయన వాపోయారు.ప్రభుత్వం గొప్పలు చెప్పడం కాదు స్వయంగా విద్యా శాఖను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకొని ఈ విదంగా పేరుకే ఉన్నత పాఠశాల తరగతి గదులు లేకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు వారి చదువులను ఏకాగ్రతతో ఏ విదంగా కోనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. తరగతి గదులు లేని పాఠశాలలను నిర్వహిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఈ ముఖ్యమంత్రి కే దక్కింది,ఇప్పటికే మతెలంగాణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఏౌర్ఫిటుర్ఘ్ఘ్ఘ ఖిఛిజౌజూ ఉుటౌజూజూర్ఘ్ఘ్ఘ)విషయంలో దేశంలో అత్యంత వెనుకబడిన రాష్టాలలో కింది నుండి రెండవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 'మన ఊరు - మన బడి' కార్యక్రమం గురుకుల విద్యాసంస్థలు విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడ్డాయని ఆయన గుర్తు చేశారు. పేద, గ్రామీణ మరియు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకులాలు కీలక పాత్ర పోషించాయని, అలాంటి విజయవంతమైన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేయడం బాధాకరమని అన్నారు.

అదే సమయంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విషయంలో కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న గురుకుల వ్యవస్థను బలోపేతం చేయకుండా కొత్త పేర్లతో వ్యవస్థలను తీసుకురావడం వెనుక ప్రభుత్వ అసలు ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో భారీ వ్యయాలు, భూసేకరణలు, నిర్మాణాల విషయంలో అవినీతి, ఆర్థిక అక్రమాలపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో సమాధానం చెప్పాలని, అవసరమైతే స్వతంత్ర విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలని,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించగా వంట సిబ్బంది బిల్లులు ఆలస్యంగా వస్తున్నాయని, అందుతున్న మొత్తాలు సరిపోవడం లేదని తెలిపారు. ఈ సమస్యను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ధనసిరి ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి పెండింగ్ బిల్లులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 'మన ఊరు - మన బడి' పనులను పునఃప్రారంభించి పూర్తి చేయాలని ఆయన డిమాండు చేశారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదు. పాఠశాలలు బలోపేతం కావాలని, గురుకులాలు మరింత అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరగాలని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు. ధనాసిరి పాఠశాలలో తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు వారి తరఫున పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచి లక్ష్మి మాణిక్,మాజీ సర్పంచి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్.గోపాల్, ఎం మల్లేశం, చెంగల్ జైపాల్ ముదిరాజ్, పవన్ రాథోడ్, మేఘనాథ్, ఉపాద్యాయులు, తదితరులు ఉన్నారు.

---

## గౌరవెల్లిలో ఘనంగా
## యోగా డే ఉత్సవాలు





అక్కన్నపేట మండలం జూన్ 20 (మనం న్యూస్): అక్కన్న పేట మండలం గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో శనివారం యోగా డే వేడుకలు జరుపుకున్నారు...జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రామన్ బాబు అధ్యక్షతన జరిగిన ప్రపంచ యోగ డే ఉత్సవాలలో భాగంగా గౌరవెల్లి ఉన్నత పాఠశాలలో యోగ డే సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా యోగాసనాల అనంతరం యోగా డే యొక్క ఆవశ్యకతను, ప్రాధాన్యతను పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నరసయ్య వివరించారు. నిత్యౌ యోగ చేసినట్లయితే సంపూర్ణమైన ఆరోగ్యం పంతులుగా తయారవుతారని ఆయన అభిప్రాయపడ్డారు.. పతాంజలి మహర్షి ప్రవేశపెట్టిన యోగ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగవైపు చూస్తున్నయని, యోగాను నిత్యం సాధన చేసినట్లయితే సంపూర్ణమైన ఆరోగ్యవంతులు తయారవుతారని ఆయన అన్నారు ఆరోగ్యమే మహాభాగ్యం కనుక ఆరోగ్యం కోసం యోగాలు నిత్యం సాధన చేయాలని ఆయన బాగా అభిప్రాయపడ్డారు. కాగా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కలికోట కృష్ణకుమారి , మదిశెట్టి రమ దేవి, చందా మంజు, నోముల చంద్రారెడ్డి ఆడెపు శ్రీనివాస్, ఏ వి ఆర్, అటెండర్ రాజేశ్వరి, తో పాటు పాఠశాల విద్యార్థులు సుమారు 200 మంది పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరౌ విద్యార్థులకు యోగాసనాలు వజ్రాసనం, పద్మాసనం, సూర్య నమస్కారాలు , శలభాసనం, ప్రాణాయామం, తదితర ఆసనాలు చేయించారు.

---

## భక్తిశ్రద్ధలతో వరుణయాగం..!

**- వర్షాల కోసం ప్రత్యేక పూజలు**

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



ఝరాసంగం. జూన్. 20.మనం. న్యూస్: వర్షాలు సమృద్ధిగా కురిసి, ఖరీఫ్ సీజన్లో పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం సాయంకాల సమయంలో వరుణయాగం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ యజ్ఞంతో పాటు జ్యోతిర్లింగాలకు అఖండ జలాభిషేకం ప్రారంభించారు. గణపతి హోమం, రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, ప్రత్యేక హారతులు, వేద పారాయణం నిర్వహించారు. వరుణయాగానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు ముఖ్య అతిథిగా హాజరై యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు ఎమ్మెల్యే మాణిక్రావును ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్ రాజు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశం, తుకారాం, వేద పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.





# నేరాల నిరోధించడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రాధాన్యతనిస్తా

## జహీరాబాద్ రూరల్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ రెడ్డి

జహీరాబాద్ జూన్ 20 మనం న్యూస్: అన్ని రకాల నేరాలను నివారించడానికి శాంతి భద్రతల పరిరక్షణకు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత నిస్తామని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డి అన్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి ముఖ్యంగా అన్ని రకాల నేరాల అదుపునకు వారి భాగస్వామ్యం తో ప్రత్యేక చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డి కొద్దిసేపు మనం న్యూస్ తో మాట్లాడుతూ తన పరిధిలోని ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషను పరిధిలోని ప్రాంతాల్లో నేరాల



నియంత్రణలో పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని ఆయన నొక్కి వక్కాణించారు. ప్రజలు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసు స్టేషన్ను ఆశ్రయించాలని, పోలీసులకు, ప్రజలకు మధ్య సమన్వయం పెంచేలా తన విధులు నిర్వహిస్తానని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐగా మొదటి పోస్టింగ్ హైదరాబాద్ నగరంలోని హుమాయున్ నగర్ పోలీసు స్టేషన్ లో పని చేశారు. హుమాయున్ నగర్ నుంచి అదే నగరంలోని స్పెషల్ పోలీసు బ్రాంచికు బదిలీ అయ్యారు. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లా పటాన్ చేరువు నియోజకవర్గంలోని అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు అనంతరం మండల కేంద్రమైన ఝరాసంగం పోలీసు స్టేషను ఎస్ఐగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా పనిచేశారు. అనంతరం అక్కడ్నుంచి చిరాగ్ పల్లి పోలీసు స్టేషను ఎస్ఐగా రెండు సంవత్స రాల పాటు పనిచేశారు. అక్క డ్నుంచి జహీరాబాద్ రూరల్ ఎస్ఐగా రాజేందర్ బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డికి స్థానిక సహ పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నూతన ఎస్ఐ రాజేందర్ రెడ్డికి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు వ్యాపార సంస్థల నిర్వాహకులు కూడా ఎస్ఐ కు ఘన సన్మానం చేసి, సాధారంగా స్వాగతం పలికారు.

# బీరంగూడ గుట్ట దేవాలయాల్లో మంత్రి వివేక్ పూజలు

- భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాల సందర్శన
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు



పటాన్ చెరు, జూన్ 20(మనం న్యూస్) : పటాన్చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రి, కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. మంత్రితో కలిసి పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో మంత్రి వివేక్, కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, కాంగ్రెస్ నాయకులు వీ.చంద్రారెడ్డి, ఎల్.రవీందర్, సుధాకర్ గౌడ్, శశిధర్ రెడ్డి, రాజి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తండ్రి ఈశ్వరయ్య మాజీ సర్పంచ్ స్వర్గస్తులయ్యారు



ఝరాసంగం. జూన్. 20.మనం. న్యూస్ : అంత్యక్రియలు నేడు తన సొంత గ్రామమైన ఈదులపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1-00 గంటల వరకు ప్రజలు కార్యకర్తల నాయకుల సందర్శన కోసం జహీరాబాద్ పట్టణంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ గారి గృహంలో ఉంచడం జరుగుతుంది₹ తదనంతరం గ్రామానికి తరలించి, అంత్యక్రియలు మధ్యాహ్నం 3. గంటలకు తన సొంత గ్రామమైన ఈదులపల్లి గ్రామంలో వ్యవసాయ క్షేత్రములో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుంది.

# బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ జూన్ 20 మనం న్యూస్: ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం జన్మదినం సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తన క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి, అతనికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జి.గుండప్ప, ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ జి. విజయ్ కుమార్, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, మొగుడంపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, కేతకీ సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ లు వెంకటేశం, నరసింహా గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.



# జిల్లా విద్యుత్తు శాఖ అధికారిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు




జహీరాబాద్ జూన్ 20 మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల టీజీఎస్ పిడిసిఎల్ కార్యాల యంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ను శనివారంనాడు నేరుగా అతని కార్యాలయంలో కలిసి జహీరాబాద్ నియోజవర్గంలో ఎలెక్ట్రిక్ పోల్స్ రెవల్యూషన్ గురించి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కలవడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కేఎంఆర్ మాట్లాడుతూ పస్తాపూర్ నుండి కుప్పానగర్ రోడ్డు కిలోమీటరు 12/6 నుండి 14/6 వరకు (కిలోమీటర్ 13/1200 నుండి 14/6 పరిధిలో పనులు) అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ పథకం కింద జీఓ ఆర్టీ నెంబరు 136 గత 28.04.2022 ద్వారా నిధులు మంజూరయ్యాయని తెలియ జేశారు. ఈ పనులను 2023 సంవత్సరంలో 'మెసర్స్ బాలాజీ హాట్ మిక్స్ కంపెనీ' అనే ఏజెన్సీకి అప్పగించడం జరిగింది. ఈ పనులు ప్రస్తుతం సంగారెడ్డి డివిజన్ ఆర్ అండ్ బి (రోడ్లు, భవనాల శాఖ) పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రతిపాదిత రహదారి సరిహద్దుల్లో (రోడ్ అలైమెంట్) పలు విద్యుత్తు స్తంభాలు వస్తున్నాయని, వాటిని అక్కడి నుండి మార్చడం (షిఫ్టింగ్) ఎంతో అవసరమని గమనించడమైనది అని.

అంతేకాకుండా, గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఝరాసంగం మండలానికి చెందిన టీజీఎస్ పిడిసిఎల్ అధికారులు విద్యుత్తు లైన్ల మార్పిడి కోసం రూ. 88.47 లక్షల అంచనా వ్యయంతో కూడిన నివేదికను₹ (ఎస్టిమెట్ నంబరు వై-2023-90-04-12-01-022) సమర్పించారు. అయితే, ఇప్పటివరకు ఆ స్తంభాలను మార్చడం జరగలేదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు భరోసానిచ్చారు.

కావున, పైన పేర్కొన్న అంచనా వ్యయం (ఎస్టిమెట్) చాలా ఎక్కువగా ఉన్నందున, సాధ్యమైనంత మేరకు ఆ అంచనాను పునఃపరిశీలించి, పునఃసమీక్షించాలని (రీవ్యా ల్యూట్) సవరించిన అంచనా వివరాలను వీలైనంత త్వరగా అందించాలని, ఇటీవల కొత్తూరు (బి) గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామస్తులు ఎలెక్ట్రిక్ ఐరెన్ పోల్స్ విషయం నా దృష్టికి తీసుకోరావడం జరిగిందని , గ్రామంలో వర్షాల కారణంగా ఐరెన్ పోల్స్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున వాటిని వెంటనే మార్చాలని స్థానికులు చెప్పిన అంశాన్ని ఎమ్మెల్యే ఒక వినతి పత్రాన్ని అందజేశారు.